

మాట్లాడుతున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోదియా

# కవిత్వం.. ఒక విశ్వ భాష

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: కవిత్వం ఒక విశ్వ భాష అని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ విజయవాడ పుస్తక మహోత్సవం రెండో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామోజీరావు సాహిత్య వేదికపై రెండో సభగా కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దక్షిణ-పశ్చిమ కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి సిసోదియా మాట్లాడుతూ.. కవిత్వం అనేది అద్భుతమైన భావవ్యక్తీకరణ విధానమని, కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా సున్నితమైన కవిత్వాన్ని సృష్టించలేదని అన్నారు.